## అధికవర్షాలవల్ల అధోగతి

[మొదటి పేజీ కొరవ]

వి. ఏటో ఆపోటిచెర్వుల క్రింద ఆయకట్టువంతుతుం దేమోనముకుంటే అసలు చెర్వులు విశ్వేటట్లులేవు. ఈఇబ్బందులవల్ల పనులుదొరకక వ్యవసాయకూలీలు తిరితరుల దినభత్యంగరుడక వస్తుతుంటున్నారు ఇచ్చేరేషను అసలే పకవక్కుకు చాలకుండావుంటే రేషనుఆరికార్లు బలవంతానచేరిసింది మైదా, మొక్క. జొన్నలు అంటగట్టుతున్నారు. వడ్లన్న డీలర్ల డిపాజిట్లు తగ్గిస్తామంటున్నారు. ఇవన్నీ ఇలావుంటే జమీందారీవుద్యోగులు ఎప్పుడో డిశెంబరులో జమీను కిస్తుల చట్టంవస్తే కిస్తులుతగ్గుతవని బలవంతాన కిస్తులు వసూలుచేస్తున్నారు. యీప్రాంత రైతులంతా ముందాటిగా వర్తకులవద్ద యీనగిరికిస్తులకు జమ ములు, కందులు. ప్రత్తి వగైరాయిస్తామని అడ్వాన్సుతీసి పై అనగా తక్కువధరకు డబ్బుతెచ్చి కిస్తులుచెల్లించే అలవాటు. కాని యీసారి పైర్లన్నీ నాశనమైనందున. వ్యాపారపైర్లు పండేసూచనలేనందున వ్యాపారులు డబ్బుయివ్వడం బిగించినందున కిస్తులుచెల్లించలేక రైతు నానాబాధపడుతున్నాడు పడిపోయేఇల్లను చూచుకుంటాడా? తిండికి గింజలుతెచ్చుకునేమార్గం వెతకుతాడా, కిస్తులకు డబ్బుసంపాదించుకుంటాడా. యేదిక్కూకానక రైతు నానాబాధలుపడుతున్నాడు. యీసమయంలో రైతును. కూలీని ప్రభుత్వం ఆదుకోకపోయిన యికలేవలేరు. గనుక తక్షణం యీ ప్రాంత శాసనసభ్యులు అన్నిప్రాంతాలుతిరిగి ప్రభుత్వానికి పరిస్థితులుతెల్పి. పంటలు పూర్తిగాపోయాయిగాన కిస్తువసూళ్ళుఆపించి. రిమీషనుయిప్పించి, అదనంగా ధాన్యంతెప్పించి పంపకంచేయించి. కూలీలకు పనులు కల్పించుటకు తెగిపోతున్న చెర్వుల మరమ్మతుచేయించుటద్వారా ఆదుకోవాలి. రైతుసంఘాలు, కాంగ్రెసుసంఘాలు ఆయాప్రాంత పరిస్థితులరిపోర్టులు శాసనసభ్యులకు, మాఆఫీసుకు ప్రభుత్వానికిపంపి, తగువత్తిడితెచ్చి తమ యిబ్బందుల యీడేర్చుకోవాలి.

మహానంద - కార్యదర్శి,
నె. జి. జమీన్‌రైతుసంఘం.

---

వైద్యం

## స్వస్థవృత్తము

పులుగుండ్ల నరసింహశాస్త్రిగారు.
—ఆయుర్వేదాచార్య.

కఫమువృద్ధియగును గరుపున కేపాటి
యన్న మేనిదిన్న యంతమాత్ర
దానినడచుకొరకె తాంబూలమవసరం
బయ్యె భుక్తికవల ననుదినంబు.

అట్లుగాక యిష్టమైనప్పుడెల్లను
విడెమొనర్ప బిత్తవృద్ధియగును
క్షీణమగుగఫంబు. చెడునగ్ని హృదయంబు
సోలు, దరిగిపోవు శోణితంబు.

ధూమపత్రంబు దముల మ్ముకోరదేర్చి
నమలుచుందురు కొంద రనాగరకులు
నాగరకులును, దారలనాటినుండి
నేటిదనుకను నొకయలవాటుగాగ॥

విడెమునంగల సౌరభ్య విభ్రమంబు
లను "టొగాకుపిషా" కొంత యగ్నమైన
దగ్ధనజ్జంమది దాక్కాలికప్ర
మోద మొకదుప్పుడిల్లునేమో తలంప.

కాని యది ధూమపత్రంబులోనిమత్తె
యగుట దిక్కాలసౌఖ్య మావంతమాత్ర
నొసగినట్లుండి యపకార మెసగిజేయు
క్రమముగానని యనుభవక్రమమె తెలుపు.

---

వ్యవసాయాదాయాలపై ప్రభుత్వంవారు అసెంబ్లీలో పెట్టదలచినబిల్లుకు సంబంధించిన నిబంధనలన్నీ తయవసంఘంవారు పూర్తిచేశారని బిల్లు జనవరిసమావేశంలో పెట్టబడుతుందని తెలియవస్తున్నది.

• • •

గత నెలాఖరువరకు ఇండియాలో మశకంపోం వల్ల 6700 మంది మరణించినట్లు యిండియామంత్రి ప్రకటించాడు. • • •

---


# పెండ్లి చేయండి

గుడ్డలకఱువుకు భయపడవద్దు!!
మే మున్నాము!!!

★

సిల్కు చీరలు సరిసుగిస్తాము – కోయంబత్తూరు కోకలున్నవి – వెంకటగిరి కండువలున్నవి – యింకేమికావలెనో వెంటనెరండి!!

✻

ప్రొప్రయిటర్లు
రాయపరపు శంకరయ్య & సన్సు ★ శ్రీ రామకృష్ణస్వదేశీమిల్సు
ట్రంకురోడ్డు - నెల్లూరు



## ది సౌత్ఇండియా కో-ఆపరేటివ్ ఇన్స్యూరెన్సుసొసైటీలిమిటెడ్.

పోస్టుబాక్సు నెం. 182, మదరాసు.

★

కంపెనీయొక్క పురోభివృద్ధి గమనములు — నమ్మకముపుట్టించు యదార్థవిషయములు

1945 | రెన్యూయల్ ఖర్చు రేషియో 7,52, కొత్తగా జరిగిన పని 67 లక్షలు. తే 31-12-45 దిన వుండు జీవఫండు. 25.45. లక్షలు

తే 31—12—45 దిన జరిగిన యీసొసైటీయొక్క 3.వ సంవత్సరపు ఆదాయవ్యయముల మదింపు లెఖవల్ల వాస్తవమయిన నికరాదాయము తేలినది. వ్యాల్యూయేషను తేదిన అమలులోయుండిన అందరు పాలిసీహోల్డర్ల వట్టాలమీద ఆదాయముతోకూడిన రివర్షనరి బోనసును ప్రకటన చేయుటగారు శిఫార్సుచేయుచున్నారు.

స్పెషల్ అండ్ సాధారణ యేజన్సీలకు దరఖాస్తులు పంపుకోవలెను.

ఎ. సుబ్రహ్మణ్యం
ఆర్గనైజరు—134 డిస్ట్రిక్ట్
స్టోనుహౌసపేట—నెల్లూరు.

(లేక)

సెక్రిటరి,
హెడ్డాఫీసు,
పోస్టుబాక్సు నెం. 182 మద్రాసు.



# ది న్యూఇండియా అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

హెడ్‌ఆఫీసు - బొంబాయి

## అగ్ని, నౌకా, ప్రమాద, జీవితభీమా వ్యాపారాలు నిర్వహిస్తారు

ఆక్టింగు ఛైర్మెన్: జె. ఆర్. డి. తాతాగారు

జీవిత భీమా వ్యాపార సంఖ్యలు

| | |
|---|---|
| 1945లో కొత్త వ్యాపారం .... .... .... .... | ఎనిమిదికోట్లకు పైగా |
| 1945 లో డిసంబర్ 31 వ తేదినాటికి మొత్తం వ్యాపారం .... .... .... .... | ఇరవై ఏడుకోట్లకు పైగా |

ఆర్థిక సంఖ్యలు

| | |
|---|---|
| పెయిడ్ అప్ క్యాపిటల్ .... .... .... .... .... .... .... .... | రు. 71,21,055 |
| మొత్తం నిధులు .... .... .... .... .... .... .... .... .... | ఏడు కోట్లకు పైగా |
| మొత్తం ఆస్తులు .... .... .... .... .... .... .... .... .... | దాదాపు తొమ్మిదికోట్లు |
| స్థాపిత మైనప్పటినుంచి చేరిన మొత్తం ప్రీమియం .... .... .... .... .... .... .... .... .... | రు. 24 కోట్లకు పైగా |
| చెల్లించిన క్లెయిముల మొత్తం .... .... .... .... .... .... .... .... | రు. 12 కోట్లకు పైగా |

భీమా చేయడానికిగాని, ప్రాతినిధ్యం వహించడానికిగాని సర్వోత్తమమైన భారతీయ కంపెనీ.

ఈ క్రింది విలాసానికి వ్రాయండి.

వై. బి. రెడ్డి
సెక్రిటరి
సబ్ ఆఫీసు, పోస్టుబాక్సు నెం. 39. నెల్లూరు.

✻ ✻

కె. గణపతి
బ్రాంచి మేనేజరు,
పన్నులైన్ బీచి, మద్రాసు.


Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.